TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 98 | శనివారం 30-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

# ఆర్థిక సంస్కరణలకు మరింత ఊతం..



◆ పార్లమెంటులో కీలక బిల్లులు..!
◆ ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగాల కల్పనపై కేంద్రం కీలక నిర్ణయం!

**న్యూఢిల్లీ:** ఆర్థిక వృద్ధి, ఆధునీకరణ, ఉద్యోగాల కల్పన, సుస్థిరతపై దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పలు పరివర్తనాత్మక బిల్లులను ప్రతిపాదించింది.వ్యవసాయ సంస్కరణల విషయంలో కాస్త వెనక్కి తగ్గినప్పటికీ, ఇతర ఆర్థిక సంస్కరణల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం అలసత్వం వహించడంలేదు. ఈ శీతాకాల సమావేశాలలో, ఆర్థిక, విద్యుత్ రంగానికి సంస్కరణల మార్గాన్ని వేగవంతం చేసింది. ఈ సమావేశాల్లో ఆరు బిల్లులను ప్రభుత్వం సమర్పించబోతోంది. భారతదేశాన్ని ప్రపంచ ప్రమాణాలతో సరిచేయడానికి , ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి వ్యూహాత్మక సమగ్రతను లక్ష్యంగా ఈ బిల్లులను పార్లమెంటు ముందుకు తీసుకువస్తోంది.

ఆర్థిక వృద్ధి, ఆధునీకరణ, ఉద్యోగాల కల్పన, సుస్థిరతపై దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పలు పరివర్తనాత్మక బిల్లులను ప్రతిపాదించింది. ప్రభుత్వ వర్గాల ప్రకారం, ఈ శాసన ప్రతిపాదనలు చమురు రంగం, షిప్పింగ్, రైల్వేలు, విమానయానం, విపత్తు నిర్వహణకు సంబంధించినవి.
ఉదాహరణకు, ఆయిల్ ఫీల్డ్స్ (నియంత్రణ, అభివృద్ధి) బిల్లు, 2024, పరిభాషను ఆధునీకరించడం ద్వారా సాంప్రదాయేతర హైడ్రోకార్బన్ అన్వేషణను ప్రారంభించడం ద్వారా వలసవాద పద్ధతుల నుండి గణనీయమైన మార్పును సూచిస్తుంది. అదేవిధంగా, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, 2024, ల్యాండింగ్ బిల్లు, 2024, సముద్ర చట్టాలను క్రమబద్ధీకరించడానికి, వాటిని మరింత సమర్థవం తంగా, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా రూపొందించడానికి సిద్ధమవుతోంది. మర్చంట్ షిప్పింగ్ బిల్లు చిన్న ఉల్లంఘనలకు క్రిమినల్ పెనాల్టీలను తొలగిస్తుంది. తక్కువ శిక్షార్హమైన, మరింత సహాయక నియంత్రణ ఫ్రేమ్‌వర్క్ వైపు వెళ్లడాన్ని సూచిస్తుంది. ఇది సముద్ర రంగాన్ని పెంచి భారతదేశం ప్రపంచ వాణిజ్య సామర్థ్యాలను పెంపొందించాలని కేంద్రం భావిస్తోంది. భారతదేశాన్ని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావడం, అభివృద్ధిని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యం. పాత వలస చట్టాల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడం, ఇంధన రంగాలలో స్వావలంబన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టిని ఇది ప్రతిబింబిస్తుందని

మిగతా 2లో



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ సంచలన ఆరోపణలు

◆ గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆరోపణ
◆ గతంలో గురుకులాల కార్యదర్శిగా పని చేశారన్న కొండా సురేఖ
◆ ఏదో తప్పు చేసినందువల్లే పదేపదే జైలుకు పోతానని కేటీఆర్ అంటున్నాడని వ్యాఖ్య

2



## సోనియా గాంధీ పట్ల తెలంగాణలోని అన్ని పార్టీలు కృతజ్ఞతతో ఉండాలి

**- పొన్నం ప్రభాకర్**

✶ సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్న
✶ తెలంగాణ కోసం ఎంతోమంది బలిదానాలు చేశారన్న మంత్రి
✶ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్నారని విమర్శ

2



## కేసీఆర్ పోరాటం వల్లే తెలంగాణ..

**- కేటీఆర్**

● పదేళ్లపాటు బంగారు పాలన
● 420 హామీలతో అధికారంలోకి కాంగ్రెస్..
● మరోసారి కదం తొక్కుదాం..
● ప్రజల పక్షాన పోరాడుదాం..
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కరీంనగర్ :** కేసీఆర్ పోరాటాల వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలియజేశారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా అల్గునూరులో దీక్షా దివస్ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టి శవయాత్రనా.. జైత్రయాత్రనా.. అంటూ ఉద్యమాన్ని ఉవ్వెత్తున సాగించడం వల్లే కేంద్రం దిగి వచ్చి ఆనాడు తెలంగాణ ఇచ్చిందన్నారు. 1948 నుంచి 1956 వరకు హైదరాబాద్ పేరిట ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉండేదని, అప్పటి ప్రధాని నెహ్రూ 1956లో రాష్ట్రాన్ని విడగొట్టి తెలంగాణకు తీరని అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ తప్పిదం వల్ల 1968 వరకు అణువణువునా తెలంగాణ అన్యాయానికి గురైందన్నారు. 1968 నుంచి 1971 వరకు తొలిదశ పోరాటం ఉధృతంగా నడిచిందని, 370 మంది అమరులైన అనంతరం 1971లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితికి ప్రజలు 11 ఎంపీ సీట్లను కట్టబెట్టారన్నారు.
ఎన్నికైన ఎంపీలను కాంగ్రెస్ ప్రలోభాలకు గురి చేసి ఉద్యమాన్ని నీరుగార్చిందన్నారు. 1971 నుంచి 2001 వరకు ప్రొఫెసర్ జయశంకర్, విద్యాసాగర్‌రావుతో పాటు కవులు, కళాకారులు, విద్యావంతులు తెలంగాణ కోసం పోరాడుతూనే ఉన్నారన్నారు. 2001లో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించి మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. టీఆర్ఎస్ ప్రారంభమైన

మిగతా 2లో

## కొలిక్కి వచ్చిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి..

### ఫడ్నవీస్‌కు మద్దతు పలికిన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్..!



**మహారాష్ట్ర :** హోం మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, రెవెన్యూ మంత్రిత్వ శాఖ, సిబ్బంది బీజేపీలోనే ఉంటాయి. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, పీడబ్ల్యూడీ వంటి ముఖ్యమైన మంత్రిత్వ శాఖలు శివసేనకు వెళ్లనున్నాయి. వ్యవసాయం, నీటిపారుదల, ఆహార సరఫరా, వైద్యారోగ్యం, సాంకేతిక విద్య మంత్రిత్వ శాఖలను ఇవ్వవచ్చని తెలుస్తోంది. మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. అయితే ముఖ్యమంత్రి మాత్రం భారతీయ జనతా పార్టీ నుంచి రావడం ఖాయంగా కనిపిస్తోంది. గురువారం (నవంబర్ 28) రాత్రి వరకు హోంమంత్రి అమిత్ షా ఇంట్లో మహాయుతి నేతల సమావేశం జరిగింది. దాదాపు 2 గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో మహారాష్ట్రలో

మిగతా 2లో

## పోర్ట్‌లోకి రేషన్ బియ్యం ఎలా వచ్చాయంటూ అధికారులను నిలదీసిన పవన్ కల్యాణ్



● నేను తనిఖీకి వచ్చే సమయంలో ఎస్పీ సెలవుపై వెళ్లడం అనుమానం కలిగిస్తోంది: పవన్ కల్యాణ్
● కాకినాడ పోర్టును తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
● అక్రమ బియ్యం రవాణా చేస్తున్న షిప్ ను పరిశీలించిన వైనం
● ఎన్నికల సమయంలో తాము చెప్పిందే ఇప్పుడు నిజమైందని వెల్లడి
● కేసులు పెట్టినా అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారని అసంతృప్తి

2

## కన్నీరు తుడుస్తా... కష్టాలు తీరుస్తా: ప్రజాదర్బార్‌లో హోమ్ మంత్రి భరోసా...

◆ ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా.
◆ అర్జీదారులకు హోం మంత్రి హామీ.
◆ ప్రజాదర్బార్‌లో ఫిర్యాదుల వెల్లువ.



2లో

## పార్లమెంట్‌లో అదానీ రగడ.. తగ్గేదే లే అంటున్న ప్రతిపక్షాలు



**న్యూఢిల్లీ:** ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ అంశంపై పార్లమెంట్ దద్దరిల్లుతోంది. దీంతో శుక్రవారం ఉదయం ఉభయ సభల సమావేశాలు ప్రారంభమైన కొద్దిసేటికే వాయిదా పడ్డాయి. అమెరికాలో అవినీతి కేసు అభియోగాల నేపథ్యం లో సభలో అదానీ వ్యవహారంపై చర్చించాలని కాంగ్రెస్ తో సహా ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ఈ విషయంలో వెనక్కి తగ్గేదేలే అన్నట్లుగా విపక్ష ఎంపీల నినాదాలతో పార్లమెంట్ ఉభయ సభలు

మిగతా 2లో

# ఆర్థిక సంస్కరణలకు మరింత ఊతం..

ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. విపక్షాల నిరసనల కారణంగా శీతాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి వారంలో ఎలాంటి కార్యకలాపాలు జరగనప్పటికీ, వచ్చే వారం నుంచి సజావుగా సాగుతుందని ప్రభుత్వ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.ఈ బిల్లులు శాసన మార్పుల కంటే ఎక్కువని ఆయన స్పష్టం చేశారు. ఇవి భవిష్యత్తు భారతదేశానికి సంబంధించిన బ్లూప్రింట్ అని అభిప్రాయపడ్డారు. వలస వారసత్వాన్ని నిర్మూలించడం, ఆర్థికాభివృద్ధికి కీలకమైన రంగాలకు సాధికారత కల్పించడం, ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించడం, సుస్థిరమైన విధానాలను అమలు చేయడం వంటి లక్ష్యాలు ఇవి అని ఆయన చెప్పారు.రైల్వేస్ (సవరణ) బిల్లు, 2024 చట్టపరమైన నిర్మాణాలను సులభతరం చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా రంగంలో గణనీయమైన మార్పులను తీసుకువస్తుందని భావిస్తున్నారు. ఇది మౌలిక సదుపాయాలు, నిర్వహణలో ఉపాధి అవకాశాలను సృష్టించగలదు. కోస్టల్ షిప్పింగ్ బిల్లు, 2024 లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడం ద్వారా, భారతీయ ఎగుమతులను మరింత పోటీగా మార్చడం, షిప్పింగ్ సంబంధిత రంగాలలో ఉపాధిని సృష్టిస్తుందని భావిస్తున్నారు.

విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లులో అర్బన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు చేర్చబడ్డారు. ఇది స్థానిక ప్రతిస్పందన వ్యవస్థలపై దృష్టి పెడుతుంది. ఇది భద్రతను పెంచుతుంది. ముప్పు పర్యవేక్షణ, అత్యవసర సేవలలో ఉపాధిని సృష్టిస్తుంది. భారత దేశాన్ని ఏరోస్పేస్ హబ్‌గా ఏర్పాటు చేయడమే ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లు (ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లు) లక్ష్యం అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# కేసీఆర్ పోరాటం వల్లే తెలంగాణ.. కేటీఆర్

నాడు కేసీఆర్‌కు మనీ పవర్, మజిల్ పవర్, మీడియా పవర్‌లాంటివి ఏమీ తోడు లేవని, కరీంనగర్‌లో సింహగర్జన ద్వారా ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. 2009 డిసెంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టి ఉద్యమానికి ఊపుతెచ్చేందుకు ప్రయత్నించడంతో అల్గునూర్ చౌరస్తా వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని ఖమ్మం ఆస్పత్రికి తరలించారన్నారు. శ్రీకాంతచారి ప్రాణత్యాగం చేశారని, పోలీస్ కిష్టయ్య బలిదానం చేసుకోవడంతో కేసీఆర్ చలించి పోయారన్నారు. 11 రోజులపాటు కేసీఆర్ ఆమరణ దీక్ష చేపడితే పరిస్థితి అదుపు తప్పుతోందని గ్రహించిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో కేసీఆర్ దీక్ష విరమించారన్నారు. అయినప్పటికి ఐదేళ్లపాటు కాంగ్రెస్ మోసం చేయడంతో 1200మంది విద్యార్థులు, యువకులు ప్రాణత్యాగం చేశారన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం కేంద్రం దిగి వచ్చి తప్పని పరిస్థితుల్లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ పదేళ్లపాటు బంగారు పాలన అందించారన్నారు. రైతాంగానికి రైతుబంధు, పింఛన్ల పెంపులాంటి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు.

2023లో కాంగ్రెస్ పార్టీ 420 దొంగ హామీలు ఇచ్చి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్నా హామీల అమలుకు మాత్రం పూనుకోవడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపుతుందన్నారు. ఆటో వాలా నుంచి రైతులు, మహిళలతో పాటు రాష్ట్రంలోని ఏ వర్గం ప్రభుత్వ తీరు పట్ల సంతృప్తితో లేదన్నారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

ఉద్యమకారులపై తుపాకీ గురి పెట్టిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కేసీఆర్‌పై అవాకులు చెవాకులు పేలుతున్నాడని, ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారన్నారు. ఏడాది గడవక ముందే ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. నాలుగేళ్లపాటు ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. హామీల అమలు కోసం ప్రతీనిత్యం పోరాడతామని, దీక్షా దివస్ స్ఫూర్తిగా మరోసారి కదం తొక్కాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావుతో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.తన ఏడాది పాలనపై రేవంత్ రెడ్డి ప్రతి గ్రామానికి, బస్తీకి, తండాకు వెళ్లి తెలుసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలా వెళ్లి తెలుసుకునే దమ్ముందా? అని సవాల్ చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్నారు. గురుకులాల్లోని విద్యార్థులు కూడా మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం పరిస్థితి ఇది అన్నారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సమితికి కరీంనగర్ జన్మస్థలమని, ఆ తర్వాత కూడా తమ పార్టీకి కరీంనగర్ పునర్జన్మ ఇచ్చిందన్నారు. పదవీ త్యాగంతో పార్టీని ప్రారంభించి... ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. 1969లో తెలంగాణ కోసం 370 మంది అమరులయ్యారని, వారి సాక్షిగా బీఆర్ఎస్ (టీఆర్ఎస్) మొదటిసారి ఎన్నికల్లో సీట్లు గెలుచుకుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి ఎనలేనిదన్నారు. కేసీఆర్ పదవుల కోసం ఆశించకుండా తెలంగాణ కోసమే ఉద్యమించారన్నారు. కేసీఆర్ అనేది సాధారణ పేరు కాదని... తెలంగాణ పోరు అని అభివర్ణించారు. ఉద్యమంలో అడ్రస్ లేనివాళ్లు ఇప్పుడు తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యమకారుల పైకి తుపాకి ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే అడుక్కుతినేవాళ్లమన్నట్లుగా మాట్లాడటం సరికాదన్నారు.తెలంగాణలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మరోసారి పోరుబాట పట్టాల్సి వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి వద్ద ఇప్పుడు అధికారం ఉందని, కానీ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్, గులాబీ జెండాకే ఉందన్నారు.ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ చరిత్రలో కేసీఆర్ హిమాలయ పర్వతమంత ఎత్తులో ఉంటే కాంగ్రెస్ ఆయన కాలి గోటికి కూడా సరిపోదన్నారు.

# కొలిక్కి వచ్చిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి..

ప్రభుత్వ ఏర్పాటుపై చర్చ జరిగింది. ఈ భేటీలో రెండు మిత్రపక్షాలు బీజేపీ ముఖ్యమంత్రి కావాలని సమ్మతి తెలిపాయి. బీజేపీ ముఖ్యమంత్రి కావడానికి రెండు పార్టీలకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పినట్లు సమాచారం.ఈ సమావేశంలో కొన్ని ముఖ్యమైన పోర్ట్‌ఫోలియోలపై కూడా చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. హోం మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, రెవెన్యూ మంత్రిత్వ శాఖ, సిబ్బంది బీజేపీలోనే ఉంటాయి. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, పీడబ్ల్యూడీ వంటి ముఖ్యమైన మంత్రిత్వ శాఖలు శివసేనకు వెళ్లనున్నాయి. వ్యవసాయం, నీటిపారుదల, ఆహార సరఫరా, వైద్యారోగ్యం, సాంకేతిక విద్య మంత్రిత్వ శాఖలను ఇవ్వవచ్చని తెలుస్తోంది.

కొత్త మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రులు కావాలని బీజేపీ అగ్ర నాయకత్వం ఏకనాథ్ షిండే, అజిత్ పవార్‌లకు విజ్ఞప్తి చేసింది. మరో రెండు రోజుల్లో బీజేపీ తన శాసనసభా పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి నాయకుడిని ఎన్నుకోనుంది. ఘనంగా ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై చర్చించారు. దాదాపు 2 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో ఏకనాథ్ షిండే, అమిత్ షా, జేపీ నడ్డాల మధ్య దాదాపు 25 నిమిషాల పాటు తొలి సమావేశం జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తరువాత అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవిస్ వచ్చారు. అక్కడ షిండే, పవార్, ఫడ్నవీస్, సునీల్ తట్కరే, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మధ్య సమావేశం జరిగింది. షిండేతో జరిగిన సమావేశంలో మరాఠా ఓటర్లలో విశ్వాసాన్ని కొనసాగించడంపై కూడా చర్చించారు.

అమిత్ షా, జేపీ నడ్డాతో భేటీ మంచిదని, సానుకూలంగా ఉందని ఏక్‌నాథ్ షిండే అభివర్ణించారు. ఇదే తొలి సమావేశం అని ఆయన చెప్పారు. అమిత్ షా, జేపీ నడ్డాతో చర్చలు జరిపారు. మరో మహాయుతి సమావేశం జరగనుంది. ఇందులో ముఖ్యమంత్రి పాత్రను ఎవరు చేపట్టాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. ముంబైలో ఈ సమావేశం జరగనుంది. అయితే, ముఖ్యమంత్రి పదవికి సంబంధించి ఎటువంటి సమస్య లేదని, తనకు “లాడ్లా భాయ్” అనేది ఇతర పదవుల కంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తుందని షిండే గతంలో స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనకు మద్దతిచ్చినందుకు దేవేంద్ర ఫడ్నవీస్ కృతజ్ఞతలు తెలిపారు. ట్విట్టర్‌లో ఒక పోస్ట్‌ను పంచుకున్న ఫడ్నవీస్, ఎన్నికల సమయంలో పార్టీ కార్యకర్తలను ప్రోత్సహించి, ప్రోత్సహించినందుకు షా ఘనత వహించారు. ‘ముఖ్యమైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2024 సందర్భంగా ఎన్నికల రంగంలో తన భారీ మద్దతును, కార్యకర్తల ప్రేరేపించిన విధానాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో మన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఏక్‌నాథ్ షిండే, అజిత్ దాదా పవార్, మహాయుతి నేతలు, మిత్రపక్షాలు కూడా పాల్గొన్నారు అంటూ సోషల్ మీడియాలో ద్వారా ఫడ్నవీస్ వెల్లడించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 23న వెలువడ్డాయి. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి ఎవరనే దానిపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

అధికార బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ముఖ్యమంత్రి పేరును ఇంకా ఖరారు చేయలేదు. 280 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీలో బీజేపీ 132 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించగా, దాని మిత్రపక్షాలు ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ వరుసగా 57, 41 సీట్లు గెలుచుకున్నాయి.

# పోర్ట్‌లోకి రేషన్ బియ్యం ఎలా వచ్చాయంటూ అధికారులను నిలదీసిన పవన్ కల్యాణ్

**కాకినాడ:** కాకినాడలోని యాంకరేజ్ పోర్టులో రేషన్ బియ్యం ఎలా వచ్చాయంటూ అధికారులను నిలదీశారు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ . ఈ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం ఇంత భారీగా అక్రమ రవాణా జరుగుతుంటే ఏం చేస్తున్నారని పోర్ట్ అధికారులపైనా, డిఎస్పీ పైనా ఫైర్ అయ్యారు.. ఇటీవల బియ్యం అక్రమ రవాణా వ్యవహారం వెలుగు చూసిన నేపథ్యంలో కాకినాడ పోర్టును మంత్రి నాదెండ్ల మనోహర్తో కలిసి పరిశీలించారు.

అలాగే రెండు రోజుల క్రితం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆధ్వర్యంలో సముద్రం లోపల సుమారు 9 నాటికల్ మైళ్ల దూరంలో రవాణాకు సిద్ధమై పట్టబడిన నౌక వద్దకు సముద్రంలో పయనించి అక్కడికి చేరుకున్నారు.. అందులో ఉన్న 640 టన్నుల బియ్యాన్ని పవన్ స్వయంగా వెళ్లి చూశారు. పశ్చిమ ఆఫ్రికా దేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న బార్జ్లో బియ్యాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, నాయకులు వచ్చి అక్రమ రవాణాను ఆపితేకానీ . చర్యలు చేపట్టరా అని పోర్ట్ అధికారులను నిలదీశారు. కాకినాడ పోర్టు నుంచి ఈ స్థాయిలో బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. అలాగే డీఎస్పీ రఘువీర్ విష్ణువు, ఎమ్మెల్యే కొండబాబును కూడా ప్రశ్నించారు. దీని వెనుక ఎంతటి వారున్నా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు కాకినాడ పోర్టును తనిఖీ చేశారు. ఇక్కడ్నించి బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని ఎప్పటినుంచో పవన్ ఆరోపిస్తున్నారు. ఇవాళ ఆయన పోర్టుకు వచ్చి స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను కాకినాడ పోర్టు పరిశీలనకు వచ్చే సయయంలోనే, జిల్లా ఎస్పీ సెలవుపై వెళ్లడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఎంతో కీలకమైన తనిఖీ సందర్భంగా ఎస్పీ ఎందుకు ఇక్కడ లేరని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసిన పవన్ కల్యాణ్ అక్రమ బియ్యాన్ని తరలిస్తున్న భారీ నౌకను పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న విషయాన్ని తాము ఎన్నికల ప్రచారం సమయంలోనే చెప్పామని, తాము చెప్పినట్టుగా ఇక్కడ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న విషయం ఇవాళ్టి పరిశీలనలో నిజమని తేలిందని పవన్ వెల్లడించారు.

వేల టన్నుల బియ్యం పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కాకినాడ పోర్టు ఫ్రీ ఫర్ ఆల్ అన్నట్టుగా తయారైందని, ఇక్కడ్నించి యధేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారని వివరించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ బియ్యం అక్రమ రవాణాను పట్టుకుని కేసులు పెట్టినా సరే... పోలీసులు, రెవెన్యూ, పౌరసరఫరా శాఖ అధికారులు నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారని పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని కూటమి నేతలు గత ప్రభుత్వ హయాం నుంచి తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో... కాకినాడ పోర్టు అంశంపై ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించారు. కాకినాడ పోర్టు అక్రమ రవాణా చాలా తీవ్రమైన అంశం అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

కాకినాడ పోర్టు నుంచి జరుగుతున్న అక్రమ రవాణా కార్యకలాపాలపై ప్రధాని మోదీకి, రాష్ట్ర హోంమంత్రి అనితకు, దర్యాప్తు సంస్థలకు లేఖలు సిద్ధం చేయాలని తన వ్యక్తిగత కార్యదర్శిని ఆదేశించారు. ఇక్కడ ఎన్నో జాతీయ సంస్థలు, పెద్ద కంపెనీలు ఉన్నాయని... అక్రమ రవాణా మార్గాల్లో ప్రమాదకర శక్తులు వస్తే ఆయా సంస్థలు, కంపెనీల రక్షణకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన అంశం అని, తీర ప్రాంతంలో అక్రమ రవాణా విషయంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందితే అది దేశ భద్రతకే భంగం కలిగిస్తుందని వివరించారు.

అక్రమ రవాణా చేస్తున్న బోటు ఓనర్లు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులు, దీని వెనకున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని, ఈ మొత్తం వ్యవహారం వెనకున్న కింగ్ పిన్ లను గుర్తించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. “పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నప్పుడు, భవిష్యత్తులో పేలుడు పదార్థాలు అక్రమ రవాణా జరగవని గ్యారంటీ ఏంటి? ఈ అక్రమ మార్గాల్లో కసబ్ వంటి ఉగ్రవాదులు వచ్చే ప్రమాదం ఉండదా? దీనిపై జిల్లా ఎస్పీ వెంటనే స్పందించాలి” అని పవన్ పేర్కొన్నారు.

## సోనియా గాంధీ పట్ల తెలంగాణలోని అన్ని పార్టీలు కృతజ్ఞతతో ఉండాలి: పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్:** దశాబ్దాల కల అయిన తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పట్ల రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కృతజ్ఞతతో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హన్మకొండ జిల్లాలోని కొత్తకొండ వీరభద్రస్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ఇవ్వాలనే దృఢసంకల్పం సోనియా గాంధీకి లేకుంటే రాష్ట్రం వచ్చేదా అని ఈరోజు దీక్షా దివస్ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఆలోచించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు జరిగాయని, ఎంతోమంది బలిదానం చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యయుతంగా ఆరోజు పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పెట్టినట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పాటును కించపరుస్తూ ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యలు చేశారని, దీనిని రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు ఖండించడం లేదో చెప్పాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని హాస్టళ్లలో ఆహారం కలుషితం కాకుండా చూసేందుకు ఫుడ్ సేఫ్టీ కమిటీ వేసినట్లు తెలిపారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్:** బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు.

ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు.

దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు.

బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు.

**అందుకే కేటీఆర్ పదేపదే జైలుకు పోతా అంటున్నాడు**

కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు.

గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసునన్నాడు

# వాడ వాడలా దీక్షా దివస్

- కెసిఆర్ దీక్షకు 15 ఏళ్లు
- ఆనాటి దీక్షను గుర్తు చేస్తుకున్న గులాబీ శ్రేణులు
- కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కెటిఆర్
- సిద్దిపేటలో అమరవీరులకు నివాళులర్పించిన హరీశ్ రావు







**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుకుంటున్నారు ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.

కరీనగర్‌లోని తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హాజరయ్యారు.. ముందుగా ఆయన ఎల్ఎండి వద్ద కేటీఆర్ అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి కెటిఆర్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, మండల వైస్ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్ తో పాటు పెద్ద సంఖ్యలో బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరిపారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ కార్యక్రమం జరిగింది

మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరిగాయి. జనగామ జిల్లాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఇక నల్గొండ, సూర్యాపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు..

## కన్నీరు తుడుస్తా... కష్టాలు తీరుస్తా: ప్రజాదర్బార్‌లో హెూమ్ మంత్రి భరోసా...

**హైదరాబాద్ :** నక్కపల్లి సమస్యలో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తా..వారి కష్టాలు తీరుస్తా నంటూ హెూం మంత్రి వంగలపూడి అనిత భరోసానిచ్చారు.ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఉద్ఘాటించారు. నక్కపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆమె శుక్రవారం ప్రజదర్బార్ నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాలు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరాగా హెూం మంత్రి అర్జీలు స్వీకరించారు.దవారితో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

సుమారు 1000 కు పైగా అర్జీలు వచ్చాయి. భూ సమస్యలు, శాంతిభద్రతలు, కుటుంబ సమస్యలు, కొత్త ఫించన్లు,రేషన్ కార్డులు తదితర అంశాలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరిస్తామని ఆమె చెప్పారు. కొన్ని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు. జిల్లా అధికారులతో పాటు పాయకరావుపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో అదానీ రగడ.. తగ్గేదే లే అంటున్న ప్రతిపక్షాలు

అట్టడుకుతున్నాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో సభల్లో గందరగోళం నెలకొంది. నిరసన, ఆందోళనల నడుమే కొద్దిసేపు సాగిన అనంతరం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఇక, రాజ్య సభలోనూ ఇదే పరిస్థితులు ఉండటంతో సోమవారానికి వాయిదా వేశారు.

# మైనర్ బాలికను లైంగికంగా వేధించిన కేసులలో నిందితునికి 2 సంవత్సరాల జైలు 2 వేల రూపాయల జరిమాన

**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 29 :**పేగడపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు ఎదుల ప్రభాకర్ ప్రవీణ్ వయస్సు 26 సంవత్సరాలు అనే వ్యక్తి లైంగికంగా వేధించిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగింది. పోలీసు అధికారులు ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు 2 వేలు జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ రామక్రిష్ణ రావు, ఎస్సై లు నవత,రవికిరణ్, సిఎంఎస్ ఎస్.ఐ రాజు నాయక్, కోర్ట్ కానిస్టేబుల్ సాగర్ మరియు సిఎంఎస్ కానిస్టేబుల్స్ కిరణ్, రాజులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# బావిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**గొల్లపల్లి (మన వెలుగు) నవంబర్ 29 :**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని చిల్వకోడూరు గ్రామ శివారులో వ్యవసాయ బావిలో శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిల్వకోడూరు గ్రామంలో ని ఓ రైతు శుక్రవారం ఉదయం తన వ్యవసాయ బావి దగ్గరికి మోటారు పెట్టడానికి వెళ్ళగా బావిలో గుర్తుతెలియని మృతదేహం కనిపించింది. దీనితో రైతు పోలీసు లకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని బావిలో నుండి బయటకు తీసి పరిశీలించారు.మృతుడు నల్లరంగు ప్యాంటు,నల్ల రంగు షర్ట్ ధరించాడని కుడి చేయి పైన సౌజన్య అనే పేరు గల టాటూ ఉన్నట్లు తెలిపారు. ఎడమ చేయి పైన దిక్కులకు సూచించే టాటూ ఉన్నట్లు తెలిపారు. చిల్వకోడూరు కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎవరికైనా మృతుని వివరాలు తెలిస్తే ధర్మపురి సిఐ 8712656817 గొల్లపల్లి ఎస్సై 8712656826 సమాచారం అందించాలని కోరారు.

# కాపాట నాటకాలు ఆడుతున్న మాజీ ఎమ్మెల్యే



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 29 :**ముధోల్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి పది సంవత్సరాలుగా నిధులు మంజూరు చేయలేదని, ఇప్పుడు ఆరోగ్యశాఖ మంత్రిని కలిసే పేరుతో ప్రజలతో కపట నాటకాలు ఆడు తున్నారని ఆయన అన్నారు.మీరు అధికారం కోసం ఎన్ని పార్టీలైనా మారుస్తారు మీరు చెప్పిన మాటలను ప్రజలు ఇక నమ్మరు. 50 సంవత్సరాలుగా మీ కుటుంబం నియోజకవర్గాన్ని పాలించిందని ఇప్పుడు మీరు మరొకసారి కపట నాటకాలు ఆడడం మానుకోవాల ని దేవోజీ భూమేష్ తెలిపారు.ఇక, ముధోల్ నియోజక వర్గం అభివృద్ధి పరంగా చాలా వెనుకబడిందని, పది సంవత్సరాలుగా ఏమి చేశారని ప్రశ్నించారు.ముధోల్ లో విద్యాసంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోతుంటే చోద్యం చూసారని ఇప్పుడు అభివృద్ధి చేస్తున్నానంటూ ప్రకటనలు ఇవ్వడం విడ్డురంగా ఉందని భూమేష్ అన్నారు.అధికారం కోసం అడ్డదారులు తొక్కే నాయకులకు ప్రజలు నమ్మడం లేదని ఆయన గుర్తుచేశారు.

# దొంగ మల్లన్న జాతరను సందర్శించిన డిఎస్పీ



**గొల్లపెల్లి (మన వెలుగు) నవంబర్ 29 :**వచ్చే నెల మొదటి వారంలో జరగనున్న మల్లన్న పేటలోని మల్లన్న జాతర సందర్భంగా శుక్రవారం జగిత్యాల డిఎస్పి డి.రఘు చందర్ మల్లన్న పేట గుడిని సందర్శించి భద్రత ఏర్పాట్లను,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి మరియు ఎటు వంటి దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి , అలాగే భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు కాబట్టి పార్కింగ్ స్థలాలను గుర్తించి వాటి ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించినారు. ఇట్టి సందర్శనలో ధర్మపురి సీఐ ఎ.నరసింహారెడ్డి గొల్లపల్లి ఎస్సై సతీష్, బుగ్గారం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి గొల్లపల్లి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, ఇఓ విక్రమ్ ఆలయ కమిటీ ట్రస్టీ శాంతయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలి



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 29 :**ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ బస్టాండ్ లో ప్రయాణికులకు సౌకర్యాలను క ల్పించాలని శుక్రవారం ముధోల్ గ్రామ స్తులు డిపో మేనేజర్ హరిప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ముధోల్ లో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టా లని, సమయానికి అనుగుణంగా బ స్సులను వచ్చేవిధంగా చూడాలన్నా రు. అదేవిధం గా బైంసా- బాసర రహ దారి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశా ల వద్ద ప్రత్యేక స్టాప్ ను ఏర్పాటు చే యాలని డిఎంను కోరారు.స్పందించిన డిఎం త్వరలో బస్టాండ్ పరిశీలిస్తాన న్నారు. అంద జేసిన వారిలో జంబుల సాయిప్రసాద్, శ్రీనివాస్ చారి, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్, దేవేందర్ తో పాటు తదితరులున్నారు.

# ఇద్దరు నకిలీ విలేఖరుల అరెస్ట్

**- డబ్బులు వసూల్ చేసిన ఇద్దరి నకిలీ విలేఖర్లు**



**మెట్ పల్లి (మన వెలుగు) నవంబర్ 29 :**ఊరు, పేరు లేని చానళ్ల పేరుతో పట్టణంలో నకిలీ విలేకర్లుగా చలామణి అవుతూ.. డబ్బులు వసూలు చేస్తున్న ఘటన మెట్ పల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లో కి వెళితే.. మెట్ పల్లికి చెందిన గుండవేని శేఖర్, రామగిరి కార్తీక్, అనే కేటుగాళ్లు పట్టణంలో నకిలీ విలేకర్లుగా చలామణి అవుతూ వసూళ్ల పర్వానికి తెర తీశారు. విలేకరి ముసుగులో వచ్చిన ఆదాయం సరిపోలేదు అనుకున్నారో ఏమో పట్టణంలో విలేకర్లుగా చలామణి అవుతునే పల్లెల్లో తనకు నచ్చిన అధికారి అవతారం ఎత్తుతున్నారు. పోలీసులు వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లా, మెట్ పల్లి పట్టణములో ఆర్సిఎం కిరాణా దుకాణం నిర్వహిస్తున్న చౌడరపు వెంకటరమణ కారులో మెట్ పల్లి నుండి సాతరం ఇంటికి కిరాణా సామాన్లు తీసుకెళ్తున్న సమయంలో వేంపేట్ శివారులోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద తన వెనుక నుండి వచ్చిన కారులోని వ్యక్తి వెంకటరమణ కారును ఆపి నీవు నకిలీ సామాన్లు తీసుకువెళ్తున్నావని నేను గుండవేని శేఖర్ (35) కే 24 యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ అని బెదిరించి మరొక రిపోర్టర్ రామగిరి కార్తీక్ (34) 95 న్యూస్ యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ ను పిలిపించుకొని వెంకటరమణను బెదిరించి, 10 వేలు ఇవ్వాలంటూ డిమాండ్ చేయగా, నన్ను విడిచి పెట్టండి అని బ్రతిమిలాడినా వినకుండా , తన వద్ద సెల్ ఫోన్ లాక్కొని అందులో నుండి ఫోన్ పే ద్వారా 4000 రూపాయలను గుండవేని శేఖర్ అకౌంట్ కు పంపించుకున్నారు. ఎవరికైనా చెపితే చంపుతామంటూ బెదిరించి వెంకటరమణ ను వదిలేశారు. ఆనోటా .. ఈనోటా విషయం తెలుసుకున్న బాధితుడు మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న సీఐ నిరంజన్ రెడ్డి కేటుగాల్లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వీరితో పాటుగా ఏఎస్ఐ సత్తయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు. ఇకనుండి మెట్పల్లి సర్కిల్ పరిధిలో నకిలీ విలేకరులుగా అవతారం ఎత్తి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లయితే వారిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# మహిళలు,యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి



**-మహిళల రక్షణ కొరకే షీ టీం , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 29 :**విద్యార్థినులు, మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.శుక్రవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో షీ టీం , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీం ,తెలంగాణ మహిళ రక్షణ విభాగం చే నూతనంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఎస్పి గారు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... మహిళలు బాలికల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, బాలికలు,అ పరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వుండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని. ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.
మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కెన ల్కెంగిక వేధిం పులకు గురౌవుతున్న, అలాగే ర్యాగింగ్ లాంటివాటికి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థును లు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కెర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళ లను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆకతాయిల పై నిరంతరం షి టీమ్ బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయి అని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712670783, డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడ తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు, ఎస్పి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్సైలు గీత, శ్వేత పాల్గొన్నారు.

# తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం దీక్ష దివస్





**-నేడు కేసీఆరే కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు**

**- రేవంత్ రెడ్డి ప్రభుత్వం 9నెలల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది**

**- బిఆర్ఎస్ 9 ఏండ్ల పాలన తెలంగాణకు స్వర్ణయుగం లాంటిది**

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 29 :**తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని, నేడు ఆనాటి ఉద్యమ చైతన్యాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకుందామని, తెలంగాణ అజరామర చరిత్రకు.. వీరోచిత సంతకం దీక్షా దివస్ అని మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ సలీం తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పరిశీలకుడిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ సలీం, జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో కలిసి ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహమ్మద్ సలీం మాట్లాడుతూ... రాష్ట్ర స్వీయ రాజకీయ అస్తిత్వం కోసం.. దీక్షా దివస్ స్ఫూర్తిగా పునరంకింతం అవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని చెప్పారు. నాటి ఉద్యమ చైతన్యాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకుందామని తెలిపారు. దేశాభివృద్ధికి.. తెలంగాణను ఒక మోడల్గా నిలిపేందుకు ఆరోజే బీజం పడిందని అన్నారు. నవంబరు 29న దీక్షా దివస్ సందర్భంగా ఆనాటి చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ అజరామర చరిత్రకు.. వీరోచిత సంతకం దీక్షా దివస్ అని పేర్కొన్నారు. నవంబర్ 29, 2009 తన జీవితంలో మరచిపోలేనని చెప్పారు. దశాబ్దాలుగా దగాపడ్డ.. తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలను తెంచేందుకు.. కేసీఆర్ నడుం బిగించిన రోజు ఇదని అన్నారు. రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడోనని నినదిస్తూ.. ఆమరణ నిరాహార దీక్షకు దిగి.. ఢిల్లీ పీఠం దిగి వచ్చేందుకు ఆరోజే నాందీ వాచకం పలికారని చెప్పారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి మెప్పించి కుల మతాలకతీతంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు.తెలంగాణ ప్రజలను కాపాడుకునేందుకు మరో సంకల్ప దీక్ష చేద్దాం తెలంగాణ లోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్సీ సలీం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మరో సంకల్ప దీక్ష కూడా చేపట్టాల్సిన తరుణమాసన్నమైంది అన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అణచివేత భయాందోళనలకు గురవుతున్నారని ఆరోపిం చారు. రేవంత్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు మళ్లీ వచ్చాయని ఆరోపించారు. తొమ్మిది ఏళ్లలో టిఆర్ఎస్ పార్టీ పాలన తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం స్వర్ణ యుగమైతే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఘాటుగా విమర్శించారు. హైదరాబాదును ప్రపంచ పటంలో అమెరికా లండన్ మాదిరిగా తీర్చిదిద్దిన ఘనత టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కే దక్కుతుంద న్నారు. ఆటో డ్రైవర్ల నుంచి భవన నిర్మాణ కార్మికుల వరకు దారిద్రరేఖకు దిగువనున్న వారి నుంచి సంపన్న వర్గాల వరకు అన్ని వర్గాల ప్రజలు అణచివేత భయాం దోళన గురవుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో నేడు మళ్ళీ బిజెపి, కాంగ్రెస్ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్థ పాలన చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీటింగ్ జరగడం లేదని, రేవంత్ రెడ్డి ప్రతి సభలో కేసిఆర్ స్మరణ చేయడం తప్ప, ఆయన ప్రజలకు ఏంచేస్తాడో చెప్పడం లేదని దుయ్య బట్టారు. దీక్ష దివస్ లో జయప్రదం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పడకేసిందని హామీలు నీటి మూటలు అయ్యా యని వాటిని ఎండగడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జడ్పి మాజీ చైర్మన్ దావా వసం త సురేష్, జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్ కుమార్, వివిధ మండలాల కార్యకర్తలు పార్టీ అన్ని విభాగాల బాధ్యులు, మండల పార్టీ, పట్టణ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.




# అవినాష్ కు మద్దతుగా ఫ్లెక్సీలు ఏర్పాట్లు

**గొల్లపెల్లి (మన వెలుగు) నవంబర్ 29 :**ప్రముఖ జబర్దస్త్ కమెడియన్ ముక్కు అవినాష్ బిగ్ బాస్ 8 లో ఓటు వేయాలని తన అభిమానులు జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని పలు పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాట్లు చేశారు.మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన అవినాష్ జబర్దస్త్ ప్రోగ్రాం పలు టీవీ షో ల ద్వారా మంచి గుర్తింపు పొందాడు.కాగా ప్రస్తుతం బిగ్ బాస్ సీజన్ 8 లో పాల్గొన్న అవినాష్ చాలా చక్కటి గేమ్ ఆడుతూ అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారు.దీంతో అవినాష్ ను బిగ్ బాస్ 8లో విజేతగా నిలిపేందుకు తన అభిమానులు ప్రచారం ముమ్మరం చేశారు.ఇందులో భాగంగా అవినాష్ బిగ్ బాస్ 8 లో విజేతగా నిలిస్తే మన జగిత్యాల జిల్లా పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగు తుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించి అవినాష్ కు ఓటు వేయాలని కోరుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శనివారం 30 నవంబర్ 2024

# రచయితకు సమత ఫౌండేషన్ చేయూత



**ఐదువేల ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్**

**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 29 :**నర్సాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో అనుశ్రీ పుస్తక రచయిత అర్లీ (కె) గ్రామానికి చెందిన సిందే శ్రీకాంత్ ను సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ ఫౌండేషన్ తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు అనుశ్రీ పుస్తక రచయిత శ్రీకాంత్ తల్లి పట్ల ప్రేమతో, భవిష్యత్తు తరాలకు తల్లి యొక్క అనురాగాన్ని తెలియజేస్తూ అద్భుతమైన పుస్తకాన్ని రచించారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించి ఆర్థిక సహాయం అందించినట్లు తాను మరెన్నో పుస్తకాలు రచించాలని సమాజాన్ని చైతన్యవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సమత ఫౌండేషన్ ఆర్గనైజర్ సాహెబ్ రావు , సీఈఓ అనిల్ కుమార్ , పీ ఆర్వో క్రాంతి కుమార్ , సాయి కృష్ణ , సలహాదారు విశ్వనాథ్ , మీడియా ఇంచార్జి శేఖర్ , నాయకులు అశోక్ , రఘు,హరీష్ ,దినేష్ ,నారాయణ , ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు యోగేష్ , రాజు , సమత ఫౌండేషన్ టీమ్ సభ్యులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం జిపిపై వరుసగా రెండు రోజులు విచారణ

**- పొంతన లేని అబద్ధపు సమాచారంతో హాజరైన అధికారులు**

**- ఆగ్రహించిన లోకాయుక్త**

**- రికవరీ సొమ్మును కూడా కాజేస్తున్నారా....?**

**- రికవరీ మొత్తం ఎందుకు చూపెట్టలేదని మొట్టి కాయలు వేసిన లోకాయుక్త"**




**బుగ్గారం (మన వెలుగు) నవంబర్ 29 :**జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం అనే అభియోగం పై లోకాయుక్త లో గురు - శుక్ర వారాలు వరుసగా రెండు రోజుల పాటు విచారణ జరిగింది. ఈ విచారణలో పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి (డీఆర్ డిఎ - పిడి), యం.రఘు వరన్ కార్యాలయ అసిస్టెంట్ ఉద్యోగులు అల్లె రాజేందర్, కొలగాని మురళి, బుగ్గారం మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియా, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి అక్బర్ లు లోకాయుక్త కు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిర్యాదు దారుడైన ప్రముఖ ఉద్యమ కారుడు, సామాజిక కార్యకర్త చుక్క గంగారెడ్డి శుక్రవారం విలేఖరులతో మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జిల్లా పంచాయతీ అధికారుల తప్పుడు సమాచారం పై "లోకాయుక్త" తీవ్రంగా ఆగ్రహించి అధికారులకు చీవాట్లు పెట్టింది. లక్షల రూపాయలు రికవరీ చేసి కూడా సరైన సమయంలో చర్యలు ఎందుకు తీసుకో లేదని మొట్టికాయలు వేసింది. బాధ్యులపై క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు చేయలేదని జిల్లా పంచాయతీ అధికారులను లోకాయుక్త గట్టిగా మందలించింది. రికవరీ చేసిన సొమ్మును కూడా కాజేస్తున్నారా....? మొత్తం రికవరీ సొమ్మును మాకు ఇచ్చిన సమాచారంలో ఎందుకు నమో దు చేయలేదని, పిర్యాదు దారుని వద్ద రికవరీ చలాన్ లు ఉన్నాయి కదా అంటూ.. లోకాయుక్త సీరియస్ గా జిల్లా పంచాయతీ అధికారులపై మండిపడింది. విజిలెన్స్ విచారణకు - లోకాయుక్త కేసుకు సంబంధం ఏమిటని ఆ విచారణకు ఆటంకాలు ఎందుకు ఉన్నాయని లోకాయుక్త ప్రశ్నించింది. ఒక గ్రామ పంచాయతీ పై వచ్చిన పిర్యాదుల విచారణ నాలుగేండ్లు గడిచినా పూర్తి కాలేదంటే ఇక మిగతా గ్రామ పంచాయతీల పరిస్థితి ఏమిటనీ, మిగతా పిర్యాదుల సంగతేమిటని లోకాయుక్త జిల్లా పంచాయతీ అధికారులను ప్రశ్నించింది. అధికారుల నుండి ఎలాంటి సమాధానం లేదు. గురువారమే జిల్లా పంచాయతీ అధికారి యం.రఘు వరణ్ లోకాయుక్త విచారణ కు హాజరు కావలసి ఉండగా ఆయన స్థానంలో బుగ్గారం మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియా ను పంపించారు. అఫ్జల్ మియా సరైన సమాధానం లోకాయుక్త కు తెలుపక పోవడంతో పాటు అసంపూర్తి, పొంతన లేని అబద్ధపు సమాదానంతో లోకాయుక్త కు హాజరు అయ్యారు. పొంతన లేని, అసంపూర్తి, అబద్ధపు సమాచారంతో ఎందుకు వచ్చావని ఎంపివొ అఫ్జల్ మియా కు లోకాయుక్త ద్వారా మొట్టి కాయలు, చీవాట్లు తగిలాయి. విచారణకు మీ డిపివో హాజరు కావాల్సిందే నని రేపే అనగా శుక్రవారమే ఆయన హాజరు కావాలని, ఆయనను రేపే పంపించండని లోకాయుక్త ఆదేశించింది. లోకాయుక్త ఆదేశాలతో తప్పనిసరి పరిస్థితిలో డీపీఓ యం.రఘు వరణ్ కార్యాలయ సిబ్బందితో లోకాయుక్త కు శుక్రవారం హాజరయ్యారు. ఆయన కూడా పొంతనలేని అబద్ధపు సమాచారం, అసంపూర్తి సమాచారంతో లోకాయుక్త కు హాజరు అయ్యారు. డిపివొ పై కూడా లోకాయుక్త మండిపడింది. తీవ్ర ఆగ్రహంతో మొట్టి కాయలు వేసి, చీవాట్లు కూడా పెట్టింది. బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంలో చేపట్టిన పూర్తి విచారణ, తీసుకున్న చర్యల పూర్తి సమాచారంతో వారానికే రావాలని లోకాయుక్త ఆదేశాలు జారీ చేసింది. కేసు తుది విచారణను డిసెంబర్ ఆరుకు వాయిదా వేసింది.

# తెలంగాణ జర్నలిస్టులందరికీ 10 లక్షల జీవిత బీమా కల్పించాలి



**- టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని**

**- చిన్న పత్రికల బలోపేతానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి**

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 29 :**ఉద్యోగ నిర్వహణలో ప్రతినిత్యం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న పాత్రికేయుల కోసం 10 లక్షల రూపాయల జీవిత బీమా సదుపాయం కల్పించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ నిర్మల్ జిల్లా జర్నలిస్టుల కమిటీ సమావేశం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం గా జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షుడు, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ, ప్రతి నిత్యం సమస్యలతో సహజీవనం చేస్తూ ప్రజా సమస్యల పట్ల పరిష్కారానికి ప్రయత్నిస్తున్న జర్నలిస్టుల రక్షణ కోసం 10 లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించి జర్నలిస్టులను ఆదుకోవాలని, అలాగే దాడులకు గురవుతున్న జర్నలిస్టుల రక్షణ కోసం జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ రూపొందించి అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు, వేధింపులు, మరియు తప్పుడు కేసుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ చట్టం తీసుకురావాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల కీలక ప్రసంగం చేశారు. సంస్థ యొక్క లక్ష్యాలు, విధి విధానాలను సభ్యులకు వివరించారు. సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజ్ పటేల్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చింతలపల్లి బాపురెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జి నరేష్, ఉపాధ్యక్షులు డి రాజేందర్ హాజరయ్యారు.

# తెలంగాణగల్ఫ్ బాధితులకు కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలి





**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 29 :**తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గల్ఫ్ బాధితులకు కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఈరోజు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రాంతం నుండి గల్ఫ్ పోవలసిన అవసరం ప్రజలకు ఉండదని నమ్మబలికి ఇంటికిఒక ఉద్యోగం ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మించి ప్రజలను మోసం చేశాడనిఅన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉత్తర తెలంగాణ నుంచి అత్యధికంగా గల్ఫ్ దేశాలకు ప్రజలు వలస వెళ్లారని దీన్ని దృష్టిలో ఉంచుకొని గల్ఫ్ పాలసీ తీసుకొస్తామని ఆనాడు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీవిషయం ప్రజలందరికీ తెలుసు అని కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గంలో అత్యధికంగా వివిధ గల్ఫ్ దేశాల్లో మరణించగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారిక ఉత్తరం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాధితుల సమస్యను తెలియజేశామని దీంతో స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాధితులు అందరికీ న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కోరుట్ల నియోజకవర్గంలో మరణించిన గల్ఫ్ బాధిత కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా మంజూరు చేశారని జువ్వాడి కృష్ణారావు అన్నారు స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గల్ఫ్ బాధితుల గురించి ఏనాడూ పట్టించుకోలేదని గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండ్రీకొడుకులు అధికారాన్ని అనుభవించి ప్రజలను మోసం చేశారని అన్నారు గల్ఫ్ పోయే పరిస్థితి ఉత్పన్నం కాదు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ నాయకులు 2014 నుండి అధికారం అనుభవించిన పది సంవత్సరాల లో మరణించిన కుటుంబాల ఇళ్లకు వెళ్లి ప్రతి కుటుంబానికి కల్వకుంట్ల సంజయ్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు క్షమాపణ చెప్పాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి జిల్లా బి సి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కౌన్సిలర్ సంగ లింగం పోతుగంటి శంకర్ గౌడ్ చేపూరి కృష్ణారెడ్డి అభి పడాల లచ్చయ్య సదుల వెంకటస్వామి నల్ల రామరాజ్ ఎంబేరి సత్యనారాయణ చల్ల పురుషోత్తమ్ చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్ దశరథం పల్లపు అశోక్ బొల్లె అక్షయ్ తోట్ల మహేష్ బుస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ హెర్బల్ టీలను సేవిస్తే చాలు.. మీ శరీరంలోని కొవ్వు మంచు ముద్దలా కరిగిపోతుంది..!

అధిక బరువును తగ్గించుకోవడం అన్నది ఎంత కష్టతరమో అందరికీ తెలిసిందే. నిత్యం వ్యాయామం చేయడంతోపాటు తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. రోజుకు తగినన్ని గంటల పాటు నిద్రించాలి. వేళకు భోజనం చేయాలి. ఇలా అన్ని రకాల సూత్రాలను పాటిస్తేనే అధిక బరువును తగ్గించుకోగలుగుతారు. బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అయితే దీంతోపాటు కొన్ని రకాల హెర్బల్ టీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా బరువును తగ్గించుకోవచ్చు. ఈ హెర్బల్ టీలను సేవించడం వల్ల చాలా త్వరగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇక ఆ హెర్బల్ టీలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మార్కెట్లో మనకు అనేక రకాల హెర్బల్ టీ పొడులు లభిస్తాయి. వాటిల్లో వైట్ టీ కూడా ఒకటి. ఈ టీని రోజుకు ఒక కప్పు సేవిస్తే చాలు, కొవ్వు మంచు ముద్దలా కరిగిపోతుంది. ఈ టీని తాగడం వల్ల కొవ్వు కణాలు కరిగిపోతాయి. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. అలాగే చైనా ప్రజలు ఎక్కువగా తాగే ఊలాంగ్ అనే టీని సేవించడం వల్ల కూడా కొవ్వు కరుగుతుంది. ఈ టీని తాగితే కొవ్వు ఆక్సీకరణ ప్రక్రియ త్వరగా జరుగుతుంది. దీంతో బరువు త్వరగా తగ్గుతారు. అధిక బరువును తగ్గించుకునేందుకు పెప్పర్మింట్ టీ కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ టీని తాగితే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆకలి నియంత్రణలోకి వస్తుంది. ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. రూయిబోస్ అనే టీ రకంలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. కనుక ఈ టీని కూడా తరచూ సేవిస్తుండాలి.

అధిక బరువును తగ్గించడంలో అల్లం టీ కూడా ఎంతో పనిచేస్తుంది. అల్లాన్ని నీటిలో వేసి మరిగించి డికాషన్లా తయారు చేసి తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. ఇందులో థర్మోజెనిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఎంతటి మొండి కొవ్వును అయినా ఈ టీతో కరిగించుకోవచ్చు. మార్కెట్లో మనకు మచా టీ కూడా లభిస్తుంది. ఇది ఆకుపచ్చ రంగులో ఆకుకూర జ్యూస్లా ఉంటుంది. కనుక దీన్ని తాగేందుకు చాలా మంది ఇష్టపడరు. కానీ ఈ టీలోనూ అనేక అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. కనుక దీన్ని కూడా తాగవచ్చు. దీన్ని తాగితే కొవ్వు కరిగే ప్రక్రియ వేగవంతం అవుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. ఇలా పలు రకాల హెర్బల్ టీలను తరచూ సేవిస్తుండడం వల్ల అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఈ టీల వల్ల పలు పోషకాలు కూడా లభిస్తాయి కనుక వీటిని తాగితే ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

## బ్యాంకులను సందర్శించిన సిఐ రామ్ నరసింహారెడ్డి



**గొల్లపెల్లి (మన వెలుగు) నవంబర్ 29 :**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, సిహెచ్ సతీష్ గొల్లపల్లి ఎస్సై గొల్లపల్లి మండలంలోని బ్యాంకులను సందర్శించి బ్యాంకు ఖాతాదారులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించినారు, అంతేకాకుండా బ్యాంకు సిబ్బందికి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచనలు చెప్పి,బ్యాంకులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రాత్రి సమయంలో బ్యాంకు భద్రతకు సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేసుకో వాలని సూచించారు.

## మాగనూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించిన ఏఐటియుసి నాయకులు.

**నారాయణ పేట ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 29 :**నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పరిధిలో గత తొమ్మిది రోజుల క్రింద విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం జరిగింది విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ ప్రేమ్ పావని, డిప్యూటీ జర్నల్ సెక్రెటరీ ఎస్ విజయలక్ష్మి , రాష్ట్ర నాయకులు వనంపల్లి జైపాల్ రెడ్డి , నారాయణపేట జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు చౌడాపూర్ శ్రీనివాస్ , మధ్యాహ్న భోజన సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్ , ఎఐటియుసి మండల కార్యదర్శి నరసింహులు , ఈరోజు స్కూల్ దగ్గరికి వెళ్లడం జరిగింది. ప్రధానోపాధ్యాయుని కలిసి వివరాలు సేకరించేందుకు పోవడం జరిగింది. పోలీసులు పర్మిషన్ లేదని స్కూల్ లోపలికి వెళ్లకుండా నాయకులను అడ్డుకో వడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులతో ప్రశ్నించే ఉద్యమకారులను అణచివేయడం సరి అయింది కాదని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతో ఈ సంఘట న జరిగిందని అన్నారు. ముక్కి పోయిన పురుగులు పడ్డ బియ్యాన్ని విద్యార్థులకు వండి పెట్టడానికి అధికారులు ఇచ్చినారు. మధ్యాహ్న భోజన కార్మికులు బియ్యం బాగలేవని చెప్పినా కూడ వినిపించుకోకుండా మేము ఇచ్చినవే వండమని చెప్పడం జరిగింది. ఫుడ్ పైజన్ అయిందని మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించిన కార్మికులని విధుల నుండి తొలగించడం అన్యాయం అన్నారు. వెంటనే తొలగించిన కార్మికులని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగిందని ఏ ఐ టి యు సి నాయకులు మీడియా కు తెలిపారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఏంజెపి విద్యార్థులు

**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 29 :**ముధోల్ మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపులే బిసి సంక్షేమ పాఠశాల విద్యార్థులు నిర్మల్ జిల్లా చెకుముఖి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అమృత తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినిస్టేడియం లో చెకుముఖి టాలెంట్ టెస్ట్- 2024 నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో కె.మంజూష 8వ తరగతి, ఏ. సంకీర్తన 9వ తరగతి, ఎం.తేజశ్రీ పదవ తరగతి విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. డిసెంబర్ 14,15,16 తేదీలలో ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు టి.అమృత, ఏటిపి అనిత, సైన్స్ ఉపాధ్యాయులు సుగంధ, సిబ్బంది, తదితరులు పేర్కొన్నారు.

## మహిళలు మరింత నాకు స్ఫూర్తి కేటీఆర్

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 29 :**తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వివిధ సమస్యలపై పోరాడుతున్న తెలంగాణ మహిళలను తనకు స్ఫూర్తిగా అభివర్ణించారు. "సమ్మక్కలు, సారక్కలు, మొక్కవోని ధైర్యంతో ముందుకురుకుతున్న ఐలమ్మలు, అలుపెరగని పోరాటం చేస్తున్న రుద్రమ్మలు, మీరంతా నాకు స్ఫూర్తి" అని ఎక్స్ లో ట్వీట్ చేశారు. ఆయన వాదన ప్రకారం, ఈ మహిళల పోరాటం తెలంగాణలో మహిళా శక్తిని మరియు సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది. కేటీఆర్ తదుపరి పేర్కొన్నవి: "మీరు ప్రజల కోసం చేస్తున్న పోరాటం నాకు గర్వంగా ఉంది, మరియు ఒక సోదరుడిగా ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను. మహిళల పోరాటా నికి అంకితమైన ఫొటోలు కూడా ఆయన షేర్ చేశారు, ఇందులో హైడ్రా కూల్చివేతలు, గురుకులాల సమస్యలు, బెటాలియన్ కానిస్టేబుళ్ల వివాదాలు మరియు దిలావర్ పూర్ ఇథనాల్ పరిశ్రమపై నిరసనలు ఉన్నాయి. ఈ పోరాటం రాష్ట్రంలో మహిళల హక్కుల పరిరక్షణకు గట్టి శక్తిగా మారినట్లు కేటీఆర్ తెలిపారు.

## బాజీరావు బాబా బోధనలు అనుసరణీయం

**సప్తాహ వేడుకల్లో కంది మౌనా శ్రీనివాసరెడ్డి**



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 29 :**ఆధ్మాతిక గురువు బాజీరావు మార్గంలో ప్రతిఒక్కరూ నడుచుకోవాలని, ఆధ్మాత్మిక చింతనను అలవర్చుకోవా లని, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాసరెడ్డి అన్నారు. జైనథ్ మండలంలోని బాలాపూర్ గ్రామంలో సప్తహ వేడుకలకు ఆమె హాజరయ్యారు. బాజీరావు బాబా భక్త మండలి, గ్రామస్తులు ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు. ముందుగా బాజీరావు బాబా చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సప్తహ వేడుకల్లో భాగస్వాములయ్యారు. భజన మండలి నిర్వాహకులతో కలిసి తాళాలు వేసి అందరినీ ఉత్సాహపరిచారు. భజన కీర్తనలు, భక్తి పాటల మధ్య ఈ వేడుకలు అత్యంత వైభవంగా, శోభాయమానంగా సాగాయి. కార్యక్రమ నిర్వాహకులు కంది మౌనా శ్రీనివాసరెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,మాజీ సర్పంచ్ రౌత్ దామోదర్, మాజీ ఉప సర్పంచ్ చెన్న గజానన్,గ్రామస్తులు గాజుల కిష్టు, దీపక్ రౌత్, పురుషోత్తం రౌత్, శ్రీనివాస్, సంతోష్, భోయర్ వినోద్, రవీందర్, కిషన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో పలు సూచనలు చేసిన ఆర్డీవో



**ఆదిలాబాద్ (మన వెలుగు) నవంబర్ 29 :**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో ఆధ్వర్యంలో ఈఈ ఆర్ అండ్ బి, తాసిల్దార్ ఇచ్చోడ, ఎంపీడీవో, బజారత్నూర్ తాసిల్దార్, ఏ ఈ ఆర్ అండ్ బి, రోడ్డు కాంట్రాక్టర్లు,ఇచ్చోడ ఎస్.ఐ ,ఈవో ఇచ్చోడ లతో సమావేశం నిర్వహించారు. ఇచ్చోడ లో రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో నెల రోజులపాటు రోడ్డు పనులు సాగాలంటే రోడ్డుపై వాహ నాలు నిలపరాదని. అదిలాబాద్ నిర్మల్ వెళ్లే బస్సులు అదిలాబాద్ వెళ్లే బస్సులు ఆదిలాబాద్ బైపాస్ వద్ద, నిర్మల్ వెళ్లే బస్సులు నిర్మల్ బైపాస్ వద్ద నిలపడం జరుగు తాయని అలాగే రోడ్డుపై నిలిపే అన్ని వాహనాలను ఐబీ స్థలంలో నిలపాలని, చిరు వ్యాపారాలు కూరగాయల వ్యాపారులు రోడ్డుపై వ్యాపారాలు చేయవద్దని ప్రజలు సహకారం అందిస్తేనే రోడ్డు పనులు త్వరగా పూర్తవుతా యని కాబట్టి ప్రజలంతా గమనించి సహకరించవలసిం దిగా కోరనైనదని ఈఈఆర్ అండ్ బి ఆదిలాబాద్ తెలిపారు.

## ఎడిటోరియల్

# ట్రంప్ పన్ను బెదిరింపులు!



ఇల్లలకగానే పండగ కాదు. అలాగే వర్తమాన ప్రపంచీకరణ యుగంలో ఎవరైనా ఏకపక్షంగా వ్యవహరిస్తామంటే కుదరదు. దెబ్బకు దెబ్బ తీసే రోజులివి. తాను అధికారానికి వచ్చిన తొలి రోజే చైనా, మెక్సికో, కెనడాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై పది, ఇరవై అయిదు శాతాల చొప్పున పన్ను విధిస్తానని రెండవసారి ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. తాము కూడా చేయాల్సింది చేస్తామని ఈ దేశాలు ఆ పెద్దమనిషికి స్పష్టం చేశాయి. వైట్‌హౌస్‌లో కొలువు తీరేందుకు ఇంకా యాభై రోజులకు పైగా గడువు ఉంది. ఈ లోగా ఈ మూడు, ఇతర దేశాలను కూడా లొంగదీసుకొని సాధ్యమైనంత మేరకు తమ కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చాలన్నది ట్రంప్ ఎత్తుగడ. అందువలన అప్పటి వరకు ఈ వ్యవహారంలో దోబూచులాటలు నడుస్తాయి. గత అనుభవాన్ని బట్టి ఎవరూ తెగే దాగా లాగే అవకాశం లేదు. ఈ లోగా ఎవరి తురుపు ముక్కలను వారు ప్రయోగిస్తారు. విదేశాల మీద నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై ఏ దేశమైనా సుంకం విధిస్తే ఆ మేరకు తమ వినియోగదారులపై భారాలు మోపాలి లేదా జనం నుంచి వ్యతిరేకత వస్తుందనుకుంటే ఆ మేరకు ప్రభుత్వాలు భరించాల్సి ఉంటుంది. 2023 వివరాలను పరిశీలించినపుడు చైనా, మెక్సికో, కెనడాల నుంచి అమెరికా దిగుమతి చేసుకున్న వస్తువుల విలువ 1.2 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. ఈ మొత్తంలో చైనా నుంచి 60 శాతం ఉంది. ట్రంప్ చెప్పినట్లుగా పన్ను విధిస్తే అమెరికాలోని ప్రతి కుటుంబం మీద 1,900 నుంచి 7,600 డాలర్ల వరకు భారం పడుతుంది. పర్యవసానంగా 1.4 నుంచి 5.1 శాతం వరకు ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. తాము దిగుమతి చేసుకున్న వస్తువుల ధరలు పెరిగితే అంతిమంగా జనం నుంచే వసూలు చేస్తామని ఇప్పటికే వాల్‌మార్ట్ వంటి బడా సంస్థలన్నీ ప్రకటించాయి. మంచి తరుణం మించిపోతుంది, పాత స్టాకు ధర ఇది పన్ను పెరిగితే ఇంత అంటూ ఇప్పటికే అనేక సంస్థలు వినియోగదార్లను ఊరిస్తున్నాయి. చైనా నుంచి దిగుమతి చేసుకొనే ఎలక్ట్రానిక్ వస్తువు ధరలు పెద్ద మొత్తంలో పెరుగుతాయి. ట్రంప్ తొలిసారి అధికారంలో ఉన్నపుడు ప్రారంభించిన వాణిజ్య యుద్ధం విధించిన పన్నులు వినియోగదారుల మీద పెద్దగా ప్రభావం చూపలేదు గానీ, ఈ సారి అలా ఉండదని అంటున్నారు. చైనా నుంచి వినియోగ వస్తువులను ఎక్కువగా దిగుమతి చేసుకుంటుండగా మెక్సికో, కెనడాల నుంచి ఇంధనం సింహ భాగం ఉంది. దాని ధరలు పెరగటం అనివార్యం. అమెరికా దిగుమతి చేసుకొనే మొత్తం ఇంధన దిగుమతుల్లో కెనడా, మెక్సికోల నుంచి నాలుగో వంతు, ఖాద్య తైలాల్లో కెనడా నుంచి సగం ఉంది. వ్యవసాయ, గొడ్డు మాంస ఉత్పత్తులను, పొటాష్ ఎరువును కూడా ఈ రెండు దేశాల నుంచి అమెరికా పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకుంటున్నది. అమెరికాలో విక్రయించే వంద చెప్పుల జతల్లో 99 విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నవే, ఒక్క చైనా నుంచే 56 శాతం ఉన్నాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై విధించే పన్నుతో కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు జరపవచ్చని, స్వదేశంలో ఉత్పత్తి పెంచటం ద్వారా ఉద్యోగ రక్షణ, కొత్త ఉపాధి కల్పించవచ్చని గతంలో ట్రంప్ అండ్ కో చెప్పిన కబుర్లకు ఎలాంటి విశ్వసనీయ ఆధారాలు లేవు. దిగుమతి పన్ను విధించేందుకు ట్రంప్ చెప్పిన సాకులు తర్కానికి నిలిచేవి కాదు. మెక్సికో నుంచి అక్రమంగా వలసలు వస్తున్నారంటూ గతంలో ఆ దేశ సరిహద్దులో గోడ నిర్మించినప్పటికీ వలసలు ఆగలేదు, చైనా నుంచి మత్తుపదార్థాలు దిగుమతి అవుతున్నట్లు ఆరోపించాడు.

ప్రపంచంలో ఏ దేశానికీ లేని నిఘా వ్యవస్థ ఉన్న అమెరికా అధినేత ఇలా మాట్లాడటం కుంటిసాకు, అమెరికన్లను వంచించటం తప్ప మరొకటి కాదు. పన్ను ప్రకటన తరువాత మెక్సికో, కెనడా అధినేతలతో ట్రంప్ ఫోన్ సంభాషణలు చేయటం బెదిరింపు-బుజ్జగింపు వ్యవహారం తప్ప మరొకటి కాదు. వాణిజ్య యుద్ధం ఎవరికీ మంచిది కాదు, తమ మంచితనాన్ని అలుసుగా తీసుకుంటే అనుభవిస్తారంటూ చైనా హెచ్చరించింది.

గతంలో తమ వస్తువులపై విధించిన పన్నుకు ప్రతిగా అమెరికా ఎగుమతి చేసే సోయా, ఇతర వ్యవసాయ ఉత్పత్తులపై చైనా కూడా ప్రతి చర్యలు తీసుకుంది. ట్రంప్ పోయి బైడెన్, తిరిగి ట్రంప్ రాకతో తన ఎగుమతులకు ప్రత్యామ్నాయ మార్కెట్లను చూసుకుంటున్నది. అందువలన తన ఉడుత ఊపులకు బెదిరే దేశాలేవీ లేవన్నది ట్రంప్ ఎంతగా గ్రహిస్తే అన్ని దేశాలకూ అంత మంచిది.

# కృత్రిమ మేధ ప్రపంచాన్ని శాసిస్తుందా?




మనలో చాలా మంది కృత్రిమ మేధ సాధనాలైన (టూల్స్) ఛాట్ జి.పి.టి, డాల్-ఇ, మిడ్ జర్నీ వంటివి ఉపయోగించి, వాటి పని తీరు చూసి మతిపోయేంత రీతిలో ఆశ్చర్యపోయుంటాం. ఛాట్ జి.పి.టి ని వినియోగిస్తుంటే అచ్చం మరో సజీవ మానవుడితో సంభాషిస్తున్న అనుభూతికి లోనవుతాం. మనం అడిగిన ఏ ప్రశ్నకైనా బదులు ఇస్తుంది. సంక్లిష్ట అంశాలను తేలిక పదాలతో అర్థమయ్యేలా వివరిస్తుంది. షేక్‌స్పియర్‌లా కవిత్వం అల్లుతుంది. వచనం రాస్తుంది. వ్యాసాలు, హోంవర్క్, అసైన్‌మెంట్లు ఇలా ఇదీ అదనీ కాదు. అన్నింటా మనకు సహకరిస్తుంది. డాల్-ఇ, మిడ్ జర్నీలను వినియోగించి మనం ఇచ్చిన సూచనల ఆధారంగా అద్భుతమైన చిత్రాలు రూపొందించవచ్చు. మనలో కళా నైపుణ్యాలు లేకపోయినా అద్భుతమైన కళాకారుడి అవతారం ఎత్తవచ్చు. కృత్రిమ మేధ సాధనాలు లా, మెడిసిన్, లెక్కల పరీక్షలు పెడితే విజయవంతంగా నెగ్గుకొచ్చాయన్న వార్తా కథనాలు వెలువడ్డాయి. వైద్య పరిశోధనా పత్రికల కోసం రూపొందించిన నివేదికలు మనుషులు రూపొందించినవే అన్నంతగా శాస్త్రవేత్తలను నమ్మించాయి. కృత్రిమ మేధ చుట్టూ నిరంతరాయంగా మీడియా సృష్టిస్తున్న ప్రచారపటాటోపం మూలంగా ఈ నూతన సాంకేతిక విప్లవంతో గతంలో ఎన్నడూ లేనంతగా మన జీవితాలు మారిపోనున్నాయనే అభిప్రాయం జనాల్లో పాదుకుంటున్నది. మనుషులకు ఉండేంత మేధస్సుగల ఈ యంత్రాలు మనుషులు చెయ్యగలిగిన పనులన్నీ చేసేస్తూ వివిధ రకాల ఉపాధి అవకాశాలను కొల్లగొట్టేసి మనల్ని పనికిమాలిన వాళ్లుగా మార్చేస్తాయన్న సాధారణ అభిప్రాయం జనంలో ప్రబలిపోయింది. కృత్రిమ మేధతో కూడిన ఆటోమేషన్ (యాంత్రీకరణ) ద్వారా లక్షలాది ఫ్యాక్టరీ ఉద్యోగాలు పోతాయని, అలాగే జర్నలిస్టులు, రచయితలు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్లు, డాక్టర్లు వంటి వృత్తి నిపుణుల అవసరం లేకుండా పోతుందని ఇప్పటికే టన్నుల కొద్దీ వ్యాసాలు వచ్చాయి. కృత్రిమ మేధ సాధనాలు అద్భుతాలే కావచ్చుగాక, కానీ అవి నిజంగానే అంత తెలివైనవా? ఛాట్ జి.పి.టి నిజంగానే మనం వేసిన ప్రశ్నలను అర్థం చేసుకుని, మనం లేవనెత్తిన అంశాలను అవలోకించి స్పందిస్తుందా? కళాకారులు తమ సృజనాత్మక శక్తితో రూపొందించే చిత్రాలు, రాసే కవిత్వం సృష్టించేటపుడు మనిషిలా ఆలోచిస్తాయా? కృత్రిమ మేధ సృష్టికర్తల సహా చాలామంది ఇప్పటికే ఇవి మానవ మేధస్సు వంటి లక్షణాలు కలిగి ఉన్నాయని ప్రకటించేశారు. కృత్రిమ మేధస్సు సాధనాలు మానవ మేధస్సుతో సమానంగా గానీ, దాన్ని దాటిపోయి ఏకైక అత్యుత్తమ సాధనాలుగా మారడానికి ఎంతోకాలం పట్టదన్న వాదన కూడా చేస్తున్నారు. ఈ వాదనలకు మనం మోసపోవాల్సిన అవసరం లేదు. వాస్తవానికి ఈ కృత్రిమ మేధ సాధనాలు మానవ మేధస్సుకు దరిదాపుల్లో లేవు. ప్రస్తుతం వీటిపై కొనసాగుతున్న పరిశోధనలు సమీప భవిష్యత్తులో మానవ మేధస్సుతో సరితూగగల వ్యవస్థను సృష్టించలేవు. అవి రూపొందించే పాఠాలు, సందేశాలు, చిత్రాలు, ఆఖరికి 'కోడ్'లను కూడా అర్థం చేసుకునే పరిజ్ఞానం కానీ, వాటి మీద పట్టుగానీ ఈ సాధనాలకు ఉండవు. కృత్రిమ మేధ ప్రధానంగా ఇప్పటికే ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం, చిత్రాల మీద ఆధారపడి పని చేస్తుంది. అందుబాటులో ఉన్న సమాచారానికి సంబంధించిన గణాంక ధోరణుల సాయంతో ఏ పదం తర్వాత ఏ పదం, ఏ విభక్తి తర్వాత ఏ వాక్యం రావాలో గ్రహిస్తుంది. అవి రూపొందించే వాక్యాలు, చిత్రాలు, పాఠాలు అన్నీ ఈ గణాంక ధోరణుల ఆధారంగా కలగాపులగం చేసి కొత్తగా మనకు అందివ్వడంతో ఈ సాధనాలకు ఆ యా విషయాల మీద చాలా పట్టు ఉందని భ్రమపడతాం. అంటే ఈ సాధనాలు పనికిమాలినవనో, గొప్ప ఆవిష్కరణలు కాదనో చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. మన పనిలో ఇవి చాలా గొప్పగా ఉపకరిస్తాయి. కాకపోతే వాటి మేధస్సు మీద అతిగా ఆధారపడితే అది పొరపాటు ధోరణులకు దారితీస్తుంది. ఒక్కోసారి వినాశకర ఫలితాలు దాపురిస్తాయి. ఉదాహరణకు మన సెల్‌ఫోన్లలో 'ఆటో కరెక్ట్', 'ఆటో కంప్లీట్ అన్న ఫీచర్లు ఉంటాయి. మనం ఏదన్నా టైప్ చెయడానికి పూర్తిగా వాటి మీదే ఆధారపడితే అది ఇచ్చే సలహాలు పొరబాటు అర్థాలకు దారితీసే అవకాశం ఉంటుంది. కాబట్టి స్వయంగా మనం దానిని సరిచూసుకోవాల్సి ఉంటుంది. తప్పులు సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంటుంది. మనం ఈ ఫీచర్లను వాడుతున్నంత మాత్రాన అవి 'తెలివైనవి' అనుకోగలమా. కృత్రిమ మేధ సాధనాలన్నీ ఈ ప్రాతిపదికన అభివృద్ధి చేసినవే. మనం రూపొందించిన వ్యాసాలలో పదబంధాలలో మార్పులు, సంక్లిష్టంగా ఉన్న వాక్యాలను సాధారణీకరించడం సంక్షిప్తం చెయ్యడం వంటి పనులకు ఛాట్ జి.పి.టి ఉపయోగపడుతుంది. అంతే తప్ప సాధికారిక సమాధానాలు ఇచ్చే శక్తి వాటికి ఉండదు. మానవ మేధస్సుతో సృజించే రచనలకు ఎంత మాత్రం సరిసాటి కావు. అలాగే కోడ్ రాయడానికి అందుబాటులో ఉన్న కోపైలట్ వంటి వాటికి కూడా పరిమితులు ఉన్నాయి. ఇది రూపొందించిన కోడ్‌ను సమీక్షించకుండా ఎవరూ ఏ కోడ్‌నూ వినియోగంలోకి తీసుకురాలేరు. ఇవాళా రేపు కార్పొరేట్ వ్యాపార వాణిజ్య సంస్థలు మానవ వనరుల మీద చేసే ఖర్చు ఎప్పటికప్పుడు తగ్గించుకోవాలనే సంస్కృతికి అలవాటు పడ్డాయి. ఇందులో భాగంగానే అవకాశం ఉన్న ప్రతి చోటా ఉద్యోగులను తొలగించి ఈ సాధనాలను వినియోగిస్తున్నాయి. అయితే వీటి మీద సరైన పర్యవేక్షణ లేని మూలంగా పొరపాట్లు దొర్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అలాగే ఈ కృత్రిమ సాధనాలను వినియోగించి తప్పుడు సమాచారం సృష్టించడం, డీప్-ఫేక్ వీడియోలు తయారు చేయడం వంటి హానికర ధోరణులకు పాల్పడే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి వీటి పట్ల తగు జాగ్రత్త వహించాలి. కృత్రిమ మేధ ద్వారా సృష్టించే కళలు, సాహిత్యం, సినిమాల పట్ల నైతిక విలువల ఆందోళనలూ ఉన్నాయి. కృత్రిమ మేధ సాధనాల ద్వారా ఒక కళాకారుడి సృజనాత్మక కళా సృష్టి ధోరణులను ఆధారంగా చేసుకుని కానీ ఇది మేధో చౌర్యం కిందకు వస్తుంది. ఇప్పటి వరకు మనం చర్చించిన కృత్రిమ మేధ ప్రోగ్రామ్‌లన్నీ జనరేటివ్ ఎ.ఐ కోవ కిందకు వస్తాయి. ఇవిగాక మరికొన్ని కృత్రిమ మేధ సాధనాలున్నాయి. వీటి ఆధారంగా అంచనాలు, నిర్ణయాలు రూపొందిస్తారు. ఈ ప్రోగ్రామ్‌లు గత సమాచారం ఆధారంగా భవిష్యత్తు పరిణామాల మీద ఒక అంచనాను అందిస్తాయి. ఇప్పటికీ వీటిని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యకలాపాల్లో విరివిగా వాడుతున్నారు. అయితే ఈ ఎ.ఐ నిర్ణయం తీసుకునే విధానాలలో తప్పుల మూలంగా చాలామందికి న్యాయంగా పరిష్కారం కావాల్సిన ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు, మెడికల్ క్లెయిమ్‌లు నిరాకరించబడడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేసిన దృష్టాంతాలు అనేకం వెలుగులోకి వచ్చాయి.

# అతిథి అధ్యాపక నియామకాల్లో జాప్యమెందుకో..?


### అర్హులైన అభ్యర్థులకు అన్యాయం

### బీజేపీ పార్టీ యువ నాయకుడు తాటివార్ రమేష్



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 29 :**కుంటాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అతిథి అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు జరిగి, మెరిట్ అభ్యర్థుల నియమకాల్లో జాప్యమెందుకని బీజేపీ పార్టీ యువ నాయకులు తాటివార్ రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్లో ఆయన మాట్లాడారు. అక్టోబర్ నెలలో కుంటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం కోసం జిల్లా డిఐఈఓ పరశురాం ప్రకటన జారీ చేశారు. దీంతో కళాశాలలో ఐదు సబ్జెక్టులకు 112 దరఖాస్తులు అర్హులైన అభ్యర్థుల నుం డి వచ్చాయి. దీంతో మెరిట్ జాబితా ప్రకారం ఐదుగురు అభ్యర్థులను ఎంపికయ్యారు. గత నెల 17వ తేదీన కళాశాలలో విధులు హాజరు కావలసి ఉండగా ఎలాంటి ఉత్తర్వులు రాకపో వడంతో అభ్యర్థుల నియామకాలు ప్రశ్నార్థకంగా మారింది. సంబంధిత జూనియర్ కళాశాలలో ఐదుగురు తాత్కాలిక స్వచ్ఛంద అధ్యాపకులను రాజకీయ నాయకుల ద్వారా అధికారులకు ఒత్తిళ్లు చేసి ఉద్యోగాలు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు జిల్లా అంతట వినిపిస్తున్నాయి. మెరిట్ ఆధారంగా చేయాల్సి ఉండగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేసి నియామకాల్లో ఆలస్యం చేస్తున్నారని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికార యంత్రాంగం తక్షణ స్పందించి మెరిట్ అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరుతున్నారు.

# జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించిన జిల్లా పాలనాధికారి



ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 29 :జిల్లా పాలనాధికారి రాజర్షి షా రూపకల్పనలో రాష్ట్రం లోనే జిల్లాలో తొలిసారిగా ఆరోగ్య పాఠశాలలను నవంబర్ 14 బాలల దినోత్సవం నాడు ప్రారంభించి, జిల్లా పాలనాధి కారి నేతృత్వం లో శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమం జిల్లాల్లో ని అన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసేం దుకు , విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, సామాజిక నైపుణ్యా లు పెంపొందించడం కోసం రూపొందించిన ఆరోగ్య పాఠశాలలో ఒక్కో వారం ఒక్కో అంశం పై అవగాహన కల్పిస్తున్న ఈ కార్యక్రమం లో శుక్రవారం కాలానుగత వ్యాధుల నివారణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో అన్ని హైస్కూల్లో , మోడల్ స్కూల్లో , జూనియర్ కాలేజీలో ఉదయం పది నిమిషాలు ఆరోగ్య పాఠశాల కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, విద్యార్థుల్లో ఆరోగ్య అలవాట్లు రావాలనీ, దీనికి సంబంధించిన సంబంధిత హెచ్ఎం తో పాటు ఒక టీచర్ విద్యార్థులకు ప్రతిరోజు ఒక ఆరోగ్య అలవాట్ల పై అవగా హన కల్పించే వీటిపై ఒక నివేదిక తయారు చేసుకొని , రిసోర్స్ టీం ద్వారా ఒక్కొక్క టీచర్ కు ఒక పీరియడు కు ఒక కంటెంట్ ఇచ్చి దానిపై అవగాహన కల్పించడం జరుగు తుందని, పిల్లలు కూడా దీనిపై మంచి డ్రాయింగ్, చార్ట్స్ వేయడం నేర్చుకుని ప్రాజెక్ట్ చేయాలని కోరారు. దీనివలన ప్రతి విద్యార్థి ఒక స్టూడెంట్ ఛాంపియన్ గా ఎంపిక చేసి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతున్నదని, దీనితో పాటు వచ్చే నెల వేరే అంశాలను జత చేసిన తరువాత క్విజ్ పోటీలను నిర్వహించి టాప్ 3 విద్యార్థులకు ప్రైజ్ మని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సర్టిఫికెట్ తో పాటు ప్రోత్సాహకం అందజేస్తామని,అదే విధంగా ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులకు, ప్రిన్సిపాల్ లకు కూడా అవార్డులు అందజేస్తామని తెలిపారు. అందరు పిల్లలు వారి ఆరోగ్యం తో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం బాగుండేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో శుక్రవారం కాలనుగతా వ్యాధుల నివారణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వేసవి కాలం, వర్షాకాలం, శీత కాలం వంటి మూడు సీజన్ లలో వచ్చే వ్యాధుల గురించి డాక్టర్ శ్రీధర్ వివరించడం జరిగిందనీ, వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని రేపటి భావిభారత పౌరులు మీరేనని, చెడువ్యసనాలకు దూరం గా ఉండాలని అన్నారు. మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండి , ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, చదువులో రానిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకొని ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని తెలియజేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విద్యా నైపుణ్యాలను సాధించగ లుగుతారని అన్నారు.